పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# గిద్యోను యొక్క చిన్న సైన్యము



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

©2014 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.



యెహోషువ మరణించిన తరువాత ఇశ్రాయేలీయులు దేవునిని విడిచి ఆయనకు అవిధేయులుగా జీవించారు. దేవుడు వారిని మిద్యానీయులకు అప్పగించాడు,

వారు వచ్చి పంట అంతటిని నాశనము చేయగా ఇశ్రాయేలీయులు గుహలలో దాక్కున్నారు.



మిద్యానీయుల భయము చేత
గిద్యోను రహస్యముగా గోధుమలను
దుళ్లగొట్టుచుండగా దేవుని
వర్తమానముతో దేవదూత అతనికి
ప్రత్యక్ష్యమయ్యాడు.

గిద్యోను తండ్రి యోవాషు అన్య దేవతలకు కట్టిన బలిపీఠమును పడద్రోసి గిద్యోను తనకు బలిపీఠమును కట్టాలని దేవుడు కోరుకున్నాడు. తనవారు తనను చంపుతారని తెలిసినప్పటికీ, అతడు దేవుడు చెప్పిన ప్రకారముగా చేశాడు.



దుష్టులైన మిద్యానీయుల మీదికి గిద్యోను ఇశ్రాయేలు సైన్యమును నడిపించాలని దేవుడు కోరుకున్నాడు, కాని అందుకు గిద్యోను భయపడ్డాడు. దేవుడు తనతో ఉన్నాడనుటకు గురుతుగా అతడు దేవునిని ఒక ప్రత్యేకమైన సూచన అడిగాడు. అతడు గొఱ్ఱె బొచ్చును నేలపై ఉంచాడు.





అప్పుడు గిద్యోను
దేవునితో– "నీవు
నాచేత
ఇశ్రాయేలీయులను
రక్షింపగోరినయెడల నేల అంతయు
ఆరియుండగా ఆ గొఱ్ఱె బొచ్చుమీద మాత్రమే
మంచుపడులాగున చేయి" అని ప్రార్థించాడు.
ఉదయమున లేచి చూచినప్పుడు నేల అంతయు పొడిగా
ఉండి గొఱ్ఱె బొచ్చుమీద మాత్రమే మంచుపడింది.

గిద్యోను అనుమానం ఇంకా తీరలేదు. మరొకసారి దేవునితో- "నేల అంతటిమీద మంచు పడి గొఱ్ఱె బొచ్చు మాత్రమే పొడిగా ఉండేలాచేయి" అన్నాడు. ఇప్పుడు నేల అంతా తడిగా ఉండి గొఱ్ఱె బొచ్చు మాత్రమే పొడిగా ఉంది.



గిద్యోనుతో ముప్పై రెండువేల మంది సైన్యముతో యుద్ధమునకు బయలుదేరాడు. కాని వారిలో మూడు వందలమంది మాత్రమే యుద్ధమునకు వెళ్ళాలని దేవుడు గిద్యోనుకు ఆజ్ఞాపించాడు.  మా బాహుబలము మాకు రక్షణ కలుగజేసినదనుకొని వారు అతిశయపడతారని దేవుడు ఎక్కువమందిని యుద్ధమునకు అనుమతించలేదు. దేవుడొక్కడే ఇశ్రాయేలీయులను కాపాడి రక్షింపగల సమర్ధుడు.



ఇంకనూ గిద్యోను భయపడుట చూచి దేవుడు మిద్యానీయుడొకడు కనిన కలను తన చెలికానికి వివరిస్తుండగా దానిని గిద్యోను వినేలా చేశాడు. ఆ కలలో ఒక యవల రొట్టె మిద్యానీయుల దండులో దొర్లి మిద్యాను గుడారమును నాశనము చేయడం ఆ మిద్యానీయుడు చూచాడు.



దానికి భయపడి ఆ మిద్యానీయుని చెలికాడు "అది ఖచ్చితంగా గిద్యోను ఖడ్గమే" అని అన్నాడు. గిద్యోను ఆ కలను ఆ కల భావమును విని దేవుడు తనకు తోడుగా ఉండి విజయాన్ని ఇవ్వబోతున్నాడని గ్రహించాడు.





రాత్రివేళలో గిద్యోను
మిద్యానీయులపై దాడిచేశాడు.
ప్రతి సైనికునికి బూరను,
కుండలను, దివిటీలను ఇచ్చి
గిద్యోను తన సైన్యముతో
మిద్యాను దండంతటిని
చుట్టుముట్టాడు.

గిద్యోను సంజ్ఞ చేయగానే సైనికులందరూ బూరలు ఊదుచూ తమ చేతులలో ఉన్న దివిటీలతో కుండలను పగులగొట్టి కేకలు వేశారు. ఆ శబ్దానికి భయపడి గలిబిలి చెంది మిద్యానీయులందరూ భయపడి పారిపోయారు.



దేవుడు వారికి ఈ గొప్ప విజయమును అనుగ్రహించిన తరువాత తమ్ముఁను ఏలమని ప్రజలు గిద్యోను అడిగారు. అందుకు గిద్యోను వారితో "నేను మిమ్ముఁలను ఏలను, దేవుడే మిమ్ముఁలను ఏలును" అని చెప్పాడు. దేవుడు మాత్రమే తన ప్రజలను గొప్పగా పరిపాలించగలడని గిద్యోనుకు తెలుసు.



గిద్యోను యొక్క చిన్న సైన్యము

ఈ కథను మనము బైబిలులో

న్యాయాధిపతులు **6-8** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్ధన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.